తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
గురువారం
02 మే 2024
పేజీలు : 08



# శ్రమించారు.. సాధించారు..!

## లక్ష్య సాధనలో పేద విద్యార్థుల తొలి అడుగు







- 10లో చేర్యాల విద్యార్థుల ప్రతిభ
- వంద శాంతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు
- మండల టాపర్లుగా ఐదు మంది విద్యార్థులు

**సంగారెడ్డి ప్రతినిధి, మే 1 (జనం సాక్షి)**

పదవ తరగతి పరీక్షల కోసం సంవత్సరం పాటు శ్రమించి విజయం సాధించారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా పదవ తరగతి పరీక్షల్లో సత్తా చాటారు సంగారెడ్డి జిల్లా కంది మండలంలోని చేర్యాల ఉన్నత పాఠశాల విద్యార్థులు. పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు తమ లక్ష్యసా ధన దిశగా తొలి అడుగు వేశారు. ఇటీవల విడుదలైన పదోతరగతి ఫలి తాల్లో ఐదు మంది విద్యార్థులు ప్రతిభ కనబరిచి మండల స్థాయిలో సత్తాచాటారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో నిరంతరం శ్రమించిన భవిష్యత్తులోనూ ఉత్తమ ఫలితాలు సాధించి బంగారు భవితకు బాటలు వేసుకోవాలని ఉపాధ్యాయులు సూచిస్తున్నారు. 8లో..



# మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యం

### ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**మక్తల్ మే 01 (జనం సాక్షి)**

మక్తల్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యమని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి గెలుపుకై కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు రవికుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మున్సిపల్ టౌన్ బూత్ స్థాయి సమావేశం నిర్వహించారు.

మిగతా8లో

# పెండింగ్ కేసులపై దృష్టి సారించండి

### జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి



**వనపర్తి బ్యూరో మే 01 (జనం సాక్షి)**

పెండింగ్ కేసులపై దృష్టి సారించాలని వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి, ఎస్సైలను ఆదేశించారు. బుధవారం వనపర్తి జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లాకు సంబంధించిన వనపర్తి టౌన్, వనపర్తి రూరల్, రేవల్లి, వీపనగండ్ల పోలీస్ స్టేషన్లకు సంబంధించిన ఎస్ఐలతో పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రెండేళ్లకు సంబంధించిన కేసుల గురించి పరిశోధన పూర్తిచేసి చార్ సీటు దాఖలు చేయాలని, పకడ్బందీగా దర్యాప్తు చేప ట్టాలని ఆదేశించారు. కోర్టు అధికారులతో సమ న్వయంతో వ్యవహరిస్తూ కేసులో పురోగతిని పర్యవేక్షించాలన్నారు చోరీ కేసులలో అన్ని కోణా లలో ప్రణాళిక ప్రకారం దర్యాప్తు చేపట్టాలని అన్నారు. సీసీ కెమెరాలను నిత్యం పర్యవేక్షించా లని, పాత నేరస్తులపై, అనుమానితులపై నిఘా కొనసాగించాలని రాత్రి వేళల్లో లాడ్జీలను చెక్ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో వనపర్తి టౌన్ ఎస్ఐ జయన్న, వనపర్తి రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి, రేవల్లి ఎస్సై తిరుపతి రెడ్డి, విపనగండ్ల ఎస్సై నందికర్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలకు వివరించండి

### బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు చెప్పి ఓట్లు అడగండి

### మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ 8లో..



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించాలని మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని న్యూటౌన్‌లో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మహబూబ్ నగర్ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఆచరణకు సాధ్యం కానీ హామీలను ఇచ్చి, ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చిందని ఆయన ఆరోపించారు.

# మోడీ విశాల్ జనసభ విజయవంతం

- జహీరాబాద్ పార్లమెంట్ ప్రజలకు ధన్యవాదాలు
- మోడీ సభకు స్వచ్ఛందంగా తరలివచ్చిన జనం
- మోడీ సభతో గెలుపు ఖాయం
- బిఆర్ఎస్, కాంగ్రెస్ కుట్రలను ఎండగట్టిన మోడీ
- టేక్మాల్‌లో జహీరాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్, జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి, బిజెపి నాయకులు మురళి



**సంగారెడ్డి ప్రతినిధి, మే 1(జనం సాక్షి)**

రాష్ట్రాన్ని దశాబ్దాల కాలం పాలించిన కాంగ్రెస్,బిఆర్ ఎస్ పార్టీలు ఏమి అభివృద్ధి చేశారని జహీరాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్, బిజెపి జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి, బిజెపి నాయకులు మురళి ప్రశ్నించారు. బుధవారం వారు మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అల్లాదుర్గ్ లో నిర్వహించిన మోడీ విశాల్ జనసభ విజయవంతం అయ్యిందని, సభ విజయవంతంకు క్రషి చేసిన జహీరాబాద్ పార్లమెంట్ ప్రజలకు పేరుపేరున ప్రతీ ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మోడీ సభతోనే జహీరాబాద్ లో బిజెపి గెలుపు ఖాయమైందని ధీమా వ్యక్తం చేశారు. 8లో



## ఘనంగా మేడే వేడుకలు

**మఖ్తల్ మే 01 (జనం సాక్షి)**

మక్తల్ పట్టణ కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా మేడే వేడుకలు నిర్వహించారు. అనంతరం నెహ్రూగంజ్ నుండి ఆజాద్ నగర్ చౌరస్తా మీదుగా మున్సిపల్ కార్యాలయం దగ్గరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ సుత్తి కొడవలి గుర్తు కలిగిన జెండాను ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కిరణ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఐఎఫ్టియు జిల్లా నాయకులు కొలిమి రాములు అధ్యక్షత వహించగా ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఎస్ కిరణ్, ఎఐపికెయస్ జిల్లా అధ్యక్షులు భగవంతు, పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు శారద, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి భాస్కర్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఈశ్వరయ్య మాట్లాడుతూ 1886లో అమెరికా దేశంలోని చికాగో నగరంలో కార్మిక వర్గం అధిక పని గంటలు తగ్గింపుకై, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా పోరాటం ప్రారంభించింది. ఈ పోరాటం లో పోలీసుల కాల్పుల్లో ఎంతోమంది కార్మికులు చనిపోయారు. అమరుల నెత్తుటి సాక్షిగా మే 1ని మేడే గా జరపాలని 1889లో ప్రపంచ కార్మిక సంఘాలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆనంద్, నాగప్ప, రాజు, మోహన్ రెడ్డి, స్కైలబ్, లక్ష్మణ్, అంజి, జి కృష్ణయ్య లింగన్న, గంగన్న, బి నరసింహ, తాయప్ప వెంకటయ్య, వెంకటప్ప, నర్సింహులు, బాబు హాజరయ్యారు.



**ఆత్మకూర్ / వనపర్తి మే 1 (జనం సాక్షి)**

హర్ ఘూవ్ - ఏక్ గంటే కార్యక్రమంలో భాగంగా ఆత్మకూర్ మండల పరిధిలోనీ కత్తెపల్లి అరేపల్లి గ్రామాల్లో రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మహబూబ్ నగర్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డిని విజయం సాధించే దిశగా అడుగులు వేయించే విధంగా పలు అంశాలపై ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ,జెడ్పి చైర్మెన్ శ్రీమతి స్వర్ణమ్మ టీ పీసీసీ అధికార ప్రతినిధి కేశం నాగరాజ్ గౌడ్, టీపిసీసీ అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి, కత్తేపల్లి విష్ణు ,మండల స్థాయి ముఖ్య నాయకులు పరమేష్ శెట్టి, రహమతుల్లా తులసి రాజ్,గంగాధర్ గౌడ్,నల్గొండ శ్రీనివాసులు ఉన్నారు. అనంతరం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి గ్రామంలోని వివిధ సమస్యలపై అడిగి తెలుసుకున్నారు.

# చదువుతో పాటు క్రీడల్లోను రాణించాలి

**మఖ్తల్ మే 01 (జనం సాక్షి)**

మక్తల్ మండలం కర్ని ఉన్నత పాఠశాలలో బుధవారం ఖో ఖో వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డివైస్ ఓ వెంకటేష్ శెట్టి, ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు బి.గోపాలం హాజరయ్యారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. డివైస్ ఓ మాట్లాడుతూ ఎండాకాలంలో బాలబాలికలు సమయాన్ని వృథా చేయకుండా క్రీడల్లో రాణించుటకు వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను ప్రభుత్వము ఏర్పాటు చేసిందని తెలిపారు. బి రూప జాతీయస్థాయి ఖో ఖో క్రీడాకారిణి అని ఆమె క్రీడల్లో మంచి శిక్షణ ఇస్తుందని



అన్నారు. బాల బాలికలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు బి.గోపాలము మాట్లాడుతూ బాలబాలికలు చదువుతోపాటు క్రీడల రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని బాలబాలికలు వినియోగించుకొని క్రీడల్లో మెరుగైన శిక్షణ పొంది రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడల్లో రాణించి కర్ని గ్రామానికి కీర్తి ప్రతిష్ట పెంచాలని కోరారు. వారం రోజుల్లో వందమంది బాలబాలికలకు తన వంతుగా క్రీడా దుస్తులను అందిస్తానని ఆయన తెలిపారు. కోచ్ పిఈటి బి.రూప మాట్లాడుతూ ఖో ఖో వేసవి క్రీడా శిక్షణ శిబిరం ఈ నెల 30 వరకు కొనసాగుతుందని అన్నారు. బాలబాలికలు అధిక సంఖ్యలో పాల్గొని ఖో ఖో క్రీడల్లో శిక్షణ పొందాలని కోరారు. అలాగే క్రీడా పాఠశాల కొరకు 4వ తరగతి, 5వ తరగతి బాల బాలికలకు క్రీడా పాఠశాలకు సంబంధించిన క్రీడాంశాలలో మెరుగైన శిక్షణ ఇచ్చి, క్రీడా పాఠశాలకు పంపుతామని తెలిపారు.

# నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి

**ఎనిమిది గంటల పని దినానికై పోరాడాలి**

**కృష్ణ మే1 (జనం సాక్షి)**

138వ మే డే సందర్భంగా కృష్ణ మండలం గుడేబల్లూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని టైరోడ్ దగ్గర జరిగిన జెండా కార్యక్రమాన్ని అధ్యక్షతగా గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు తాయప్ప అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు ఏ,జీ, భుట్టో మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక సంక్షేమ చట్టాల్లో 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చి వేసి మిగతా 15 చట్టాలను అడ్రస్ లేకుండా చేశారు. ఈ నాలుగు లేబర్ కోడ్ లో కార్మికులు సమ్మెపై అనేక ఆంక్షలు మరియు 8 గంటలకన్నా అధిక గంటలు పని చేయించుకోవచ్చని నిబంధన ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ వంటి కార్మిక వ్యతిరేక విధానాలను ఈ నాలుగు లేబర్ కోర్సులో పొందుపరిచారు. 8 గంటల పని స్థానంలో 12 గంటల పని చేయవచ్చని నిబంధన తీసుకొచ్చిన తర్వాత అడ్డు అదుపు లేకుండా కార్మిక వర్గాన్ని దోచుకోవడానికి అవకాశం కల్పించినట్లే ఎనిమిది గంటల పని దినము నిబంధన ఉన్ననాడు కూడా యజమాన్యం అధిక గంటలు పని చేయించిన చరిత్ర ఉంది. కావున ఈ నాలుగు లేబర్ కోట్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెకానిక్ సంఘం అధ్యక్షులు, ఆంజనేయ,ార్యదర్శి, చంద్రు, నాయకులు ఎల్లప్ప, హుసేనప్ప, మహదేవ్, మల్లేష్, ఆశప్పతో పాటు



కార్మికులు వెంకటేష్, లక్ష్మప్ప ,ఆనంద్, మల్లేష్, వెంకటేష్, మహదేవ్, భీంశప్ప, హన్మంతు, తదితరులు, పాల్గొన్నారు.

# కార్మికులకు ఎనిమిది గంటల పని దినములు కల్పించాలి




**మఖ్తల్ మే 01 (జనం సాక్షి)**

ప్రపంచ కార్మిక దినోత్సవం 138వ మే డే సందర్భంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మక్తల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎర్రజెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా కమిటీ నాయకులు టి నర్సింలు కార్మికుల ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచ కార్మిక వర్గానికి 8 గంటల పని దినము కావాలని అన్నారు. 1886 మే 1న అమెరికా దేశంలోని చికాగో నగరంలో కార్మికులు 8 గంటల పని దినము కోసం శాంతియుతంగా పోరాటము చేశారు. నాటి పాలకవర్గాలు పెట్టుబడిదారులు ఈ విషయాన్ని సహించలేదు. శాంతియుత ఆందోళన పై పోలీసులను ఉసిగొలిపినారు. కార్మికుల నెత్తుటితో తడిసిన వస్త్రాలనే తమ ఎర్రని జెండాలుగా ఎగురవేశారు. నాటినుండి సకల దేశాల కార్మికులు మే 1న కార్మికుల పోరాట దీక్ష దినముగా జరుపుకుంటారు. నాడు కార్మిక వర్గము ప్రదర్శించిన విరోచిత పోరాటాల స్ఫూర్తి నేటికి ఆదర్శనీయం ఇప్పటికీ మనదేశంలో ఎనిమిది గంటల పని దినము సక్రమంగా అమలు కావటం లేదన్నారు. కార్మికులకు కల్పించవలసిన సౌకర్యాలు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వము కల్పించడం లేదు. నూతన చట్టాలను తీసుకుని వచ్చి కార్మికులపై అనేక భారాలను మోపుతున్నది వీటన్నిటికై మరోసారి ఉద్యమాన్ని ఉధృతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో కార్మికులు రాము, ఖాసీం, కురుమయ్య, హమాలీ కార్మికులు, మధ్యాహ్న భోజన కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## కార్మిక చట్టాలను కాపాడుకుందాం

**ఆత్మకూరు/ వనపర్తి మే 1 (జనం సాక్షి)**




అమరచింత మండల కేంద్రంలో మే డే కార్యక్రమాన్ని సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సీఐటీయూ జెండాను కా,, రమేష్, కా,, బుచ్చన్న, ఎగురావేయగా, లోడింగ్ అన్ లోడింగ్ హమాలీ యూనియన్ జెండాన్, యూనియన్ ప్రధాన కార్యదర్శి నరసింహ అప్పి ఆటో యూనియన్ జెండాన్, ప్రెసిడెంట్ ఆసిరెడ్డి ఎగురావేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి రమేష్, అమరచింత మున్సిపల్ వైస్ చైర్మన్ గోపి, వ్యవసాయ కార్మిక సంఘము జిల్లా ఉపాధ్యక్షులు అజయ్, బీడీ కార్మిక సంఘము జిల్లా అధ్యక్షులు బుచ్చన్న, మున్సిపల్ యూనియన్ జిల్లా నాయకులు ప్రభాకర్, అంగన్వాడీ జిల్లా నాయకురాలు నాగేంద్రమ్మ, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు శాంతమ్మ, హమాలీ యూనియన్ నాయకులు వెంకటేష్, అపి ఆటో యూనియన్ నాయకులు ఆశీ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శ్యామ్ సుందర్, మండల నాయకులు అరుణ్ కుమార్, గోవర్ధన్, ప్రేమ్ కుమార్, చిన్న, రవి, కాకి శ్రీను, వెంకటేష్, మంజుల, రేణుకలత, సంధ్య, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## సిఈఐఆర్ పోర్టల్ ద్వారా చోరికి గురైన పోన్ లభ్యం

**సిఐ నాగార్జున.ఎస్సై మాధవరెడ్డి**

**కల్వకుర్తి మే 1(జనం సాక్షి)**




కల్వకుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్పీ నాగర్ కర్నూల్ ఆదేశానుసారం సిఈఐఆర్ పోర్టల్‌లో మిస్సయిన సెల్ఫోన్లను సాంకేతిక పరిజ్ఞానంతో వెతికి గుర్తించి పోగొట్టుకున్నటువంటి బాధితులకు సెల్ ఫోన్లు సిఐ నాగార్జున ఎస్సై మాధవరెడ్డి లు బుధవారం బాధితులకు అందించారు. ఈ సందర్భంగా సిఐ, ఎస్సైలు మాట్లాడుతూ సిఈఐఆర్ సాంకేతిక పరిజ్ఞానంతో చోరికి గురైన మిస్స్ అయన ఫోన్లను కనిపెట్టడం సులభం అని అన్నారు. సెల్ ఫోన్‌లు పోయన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు సంబంధించిన వివరాలు అందించాలని కోరారు. సాంకేతిక పరిజ్ఞానంతో చోరికి గురైన పోన్ లను కనిపెట్టిన పోలీస్ సిబ్బంది చిరంజీవి, దావూద్, నజీర్ లను సిఐ, ఎస్సై లు అభినందించారు.

# కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక



**కోహెద మే 1 (జనం సాక్షి):**
మండలంలోని మైసంపల్లి గ్రామానికి చెందిన పలువురు బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంద ధర్మయ్య ఆధ్వర్యంలో గ్రామ తాజా మాజీ ఉప సర్పంచ్ నరాల స్వరూప- కుమార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్దిని చూసి ఇక మునుముందు కాంగ్రెస్ పార్టీ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో హుస్నాబాద్ నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమంటూ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. గత బిఆర్ఎస్ పాలనలో సర్పంచులకు,ఉప సర్పంచ్ లకు ఎలాంటి గౌరవం దక్కకపోవడం పదవులకు మాత్రమే అంకితమయ్యామంటూ అందుకే సోనియా అమ్మ తల్లి దీవెనలతో రేవంతన్న పొన్నం ప్రభాకర్ అడుగుజాడల్లో నడుచుటకై కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నామని నరాల స్వరూప -కుమార్ అన్నారు. మైసంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు తిరుపతి యాదవ్ మాట్లాడుతూ మా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ మైసంపల్లి అభివృద్ధి కోసమే తోడ్పడుతామంటూ మైసంపల్లి ఉప సర్పంచ్ స్వరూప- కుమార్ యాదవ్ చేరడం సంతోషంగా ఉంది దానికి తోడు మరో 15 మంది బిఆర్ఎస్, బిజెపి కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇటిక్యాల రాజయ్య, బొమ్మ గాని పెద్ద నారాయణ, భాష్యం పల్లి అశోక్, జిట్ట రాజు తదితరులు చేరారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు బస్వారాజు శంకర్, ప్రధాన కార్యదర్శి వేల్పుల వెంకటస్వామి, సముద్రాల మాజీ సర్పంచ్ పిల్లి రాజయ్య, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతిలో 10/10 సాధించిన గూడెం తేజస్వినిని సన్మానించిన ఎమ్మెల్యే

**శ్రీరంగాపూర్ మే 1 (జనం సాక్షి)**
శ్రీరంగాపూర్ గ్రామానికి చెందిన గూడెం బాలకృష్ణ కూతురు గూడెం తేజస్విని నిన్న విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో 10/10 సాధించిన అమ్మాయిని వనపర్తి శాసనసభ్యులు తుడిమేగా రెడ్డి తేజస్విని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు వహీద్ పాల్గొనడం జరిగింది.



## కోహెడలో కాంగ్రెస్ పార్టీ నాయకుల విస్తృత ప్రచారం

**కోహెద మే 1 (జనం సాక్షి):**
మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బుధవారం ఆయన సతీమణి రేఖ, కుమార్తె అలాగే వారి కుటుంబ సభ్యులు,బంధువులు మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు మంద ధర్మయ్య, ప్రధాన కార్యదర్శి వేల్పుల వెంకటస్వామి, మహిళా నాయకురాలు కర్ణకంటి మంజులరెడ్డి, స్థానిక నాయకులు గోరిట్యాల లక్ష్మణ్, తిరుపతి,యువత అధ్యక్షులు దూలం శ్రీనివాస్, సోషల్ మీడియా ఇంచార్జి రఫీ వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులకు అధిక మద్దతు ధరలను ఇచ్చే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి



**తూప్రాన్ మే 1 (జనం సాక్షి) :**
రైతు వ్యతిరేక బిఆర్ఎస్ బిజెపి పార్టీలను ఓడించి రైతులకు మేలు చేసే అధిక మద్దతు ధరను ప్రకటించే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పాకాల శ్రీహరి రావు తెలిపారు. ఆయన తూప్రాన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే స్వామినాథన్ కమిషన్ అమలు చేయడానికి సిద్ధంగా ఉందని దీనివల్ల రైతులకు అన్ని పంటలకు క్వింటాల్కు 1000 రూపాయల నుండి 5000 రూపాయల వరకు లబ్ది పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. బిజెపి ప్రభుత్వం రైతులను ఓటు కాడికి హక్కు లేదని పదేళ్ల పాలనలో రైతులు ఆర్థికంగా ఎదగలేకపోయారని అన్నారు 2016లో ప్రధాని మోడీ 2022 వరకు రైతుల ఆదాయం పెట్టింది చేస్తానని బహిరంగంగా చెప్పారని ఇంతవరకు రైతులు పండించిన పంటకు లాభసాటి ధర రావడంలేదని విమర్శించారు. దేశవ్యాప్తంగా రాష్ట్రాలలో లక్షలాది ఎకరాలలో పంట నష్టం జరిగి రైతులు కోలుకోలేని విధంగా నష్టపోయినప్పటికీ పంటలు బీమా పథకం అమలు చేయక పంట నష్టపరిహారం కూడా అందించడం లేదని విమర్శించారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం వ్యవసాయ పనులకు అనుసంధానం చేయడం లేదని దీనితో రైతులు ప్రైవేట్ అప్పుల వడ్డీ భారం ఆత్మహత్యలకు పాల్పడి దుస్థితి వచ్చిందని అన్నారు. చేస్తామని ముందు చెప్పి ఐదు సంవత్సరాల వరకు రుణమాఫీ చేయకపోవడంతో లక్షకు పైగా వడ్డీ కట్టాల్సి వచ్చిందని అన్నారు. పేదలకు భూములు పంచిన ఘనత కాంగ్రెస్ పార్టీకి ఉండగా టిఆర్ఎస్ బిజెపి ప్రభుత్వాలకు రైతుల భూములను లాక్కొని కంపెనీలకు ధనవంతులకు విక్రయించిందని విమర్శించారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో కాంగ్రెస్ అభ్యర్థులు మెదక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలిపించాలని రైతులను కోరారు. విలేకరుల సమావేశంలో టిపిసిసి అధికార ప్రతినిధి రామచంద్ర గౌడ్, కౌన్సిలర్ రవీందర్ గుప్తా, కృష్ణ, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.



## కార్మికులకు అండగా ఉంటా

### జిల్లా అధ్యక్షులు మహిపాల్ రెడ్డి

**తూప్రాన్ మే 1 (జనం సాక్షి)**
కార్మికుల ఐక్యత పోరాట ఫలితమే మేడే అని ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ నాయకులు చిట్కుల మైపాల్ రెడ్డి తెలిపారు. తూప్రాన్ టోల్గేట్ వద్ద టోల్గేట్ కార్మికుల ఆధ్వర్యంలో మేడే జెండా ఆవిష్కరణ చేసిన సందర్భంగా మాట్లాడారు పనిచేసే కార్మికులకు అండగా ఐఎన్టియూసీ ఉంటుందని కార్మికులకు పాటుపడుతుందని అన్నారు. కార్మికులకు అందరికీ అండగా తాను ఉంటానని ఈ చిన్న సమస్య వచ్చినా తాను అండగా ఉండి పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టోల్గేట్ మేనేజర్ శరత్ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, వైస్ ప్రెసిడెంట్ నరేందర్, శ్రీకాంత్, బద్రి, సాహిద్ పాషా, ప్రవీణ్, మహేష్, నర్సింలు, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయాంలోనే మెదక్ అభివృద్ధి



- నీలం మధును భారీ మెజార్టీతో గెలిపిద్దాం
- మెదక్ జిల్లా అభివృద్ధికి తోడ్పడుదాం
- ఎంపీటీసీ కృష్ణారెడ్డి

**వెల్దుర్తి మే 1 (జనం సాక్షి)**
మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధును పార్టీలకు అతీతంగాభారీ మెజార్టీతో గెలిపించుకో వాల్సిన బాధ్యత మెదక్ జిల్లా ప్రజలపై ఉందని మాసాయిపేట ఎంపీటీసీ కృష్ణారెడ్డి అన్నారు. నీలం మధు ఒక గొప్ప సంఘ సేవకుడని ఎంతోమంది పేద విద్యార్థులకు తన సొంత ఖర్చుల ద్వారా విద్యను అందిస్తున్నాడని స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా ఎంతోమంది పేదలను ఆదుకుంటున్నాడని ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ పేదోడి పార్టీ అనడానికి నీలం మధు ఎంపీ టికెట్ ఇవ్వడమే ఒక నిదర్శనం కాంగ్రెస్ పార్టీలో అన్ని వర్గాల వారికి సమన్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. మెదక్ పార్లమెంట్ స్థానాన్ని ముదిరాజులకు ఇవ్వడం ఎంతో గొప్ప విషయమని ఆయన అన్నారు. మెదక్ పార్లమెంటు స్థానానికి ఘనమైన చరిత్ర ఉందని ఇదే స్థానం నుండి శ్రీమతి ఇందిరా గాంధీ గారు ఎంపీగా గెలిచి భారతదేశానికి ప్రధానమంత్రిగా సేవలందించిన ఘనత మన మెదక్ పార్లమెంటు స్థానానికి దక్కింది. ఆమె హయాంలోని ఓడిఎఫ్ డిఫెన్స్ బిహెచ్ఇఎల్ హెచ్ఎంటి లాంటి ఎన్నో పరిశ్రమలను నెలకొల్పి ఇక్కడి ప్రజలకు ఉపాధి కల్పించడం జరిగిందని ఆయన అన్నారు. పార్టీలకు అతీతంగా నీలం మధును గెలిపించి రాహుల్ గాంధీకి మెదక్ పార్లమెంట్ స్థానాన్ని గిఫ్ట్‌గా ఇవ్వాలని ఆయన అన్నారు.



## బిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి

### తూప్రాన్ మున్సిపల్ అధ్యక్షులు సతీష్ చారి

**తూప్రాన్ మే 1 (జనం సాక్షి):**
ఇంటింటికి కేసీఆర్ అమలు చేసిన పథకాలు అందాయని టిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని తూప్రాన్ మున్సిపల్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సతీష్ చారి తెలిపారు తూప్రాన్లు వార్డులలో కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలోనే ప్రజలు సంక్షేమంగా ఉన్నారని, రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క పథకం కూడా అమలుకాలేదన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్ రాంరెడ్డి భారీ మెజారిటీ తో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకులు మన్నే శ్రీనివాస్, మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ మన్నే నాగరాజు, వార్డు అధ్యక్షులు ఆంజనేయులు, మాజీ వార్డు సభ్యులు మాలే సంతోష్, బిఈఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉప్పల నర్సింలు గుప్తా, మామిండ్ల అనిల్, బండెల నరేష్, యాసిన్, నాగరాజు యాదవ్, పసుల విజయ్, జయరాం, చెలిమల నరేష్, గణేష్, శ్రీనివాస్ రెడ్డి, బూత్ అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్మిక హక్కులను పరిరక్షించుకుందాం



**కొమురవెల్లి మే 01 (జనం సాక్షి)**
కార్మిక హక్కులను పరిరక్షించుకుందామని సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య అన్నారు. 138వ మే డే ఉత్సవాలలో భాగంగా కొమురవెల్లి మండలంలోని అయినా పూర్ గ్రామంలో కమ్యూనిస్టు పార్టీ జెండాను భూమయ్య ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..మేడే స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక హక్కుల సాధన కోసం పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కొమురవెల్లి మండల నాయకులు మల్లం అంజయ్య, డివిజన్ నాయకుడు జంగిలి యాదగిరి, నంగి కనకయ్య, ఎగుర్ల ఎల్లయ్య, గజ్జల సురేందర్, నరసయ్య, మల్లేశం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారానికి ఉవ్వెత్తు స్పందన

### మార్నింగ్ వాక్‌లో ఎమ్మెల్యే వెంట కదం తొక్కుతున్న పట్టణవాసులు

**వనపర్తి బ్యూరో మే 01 (జనం సాక్షి)**



నాగర్కర్నూల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ గత వారం రోజులుగా వనపర్తి పట్టణంలో మార్నింగ్ వాక్‌ను చేపట్టిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి ఇంటింటి ప్రచారానికి భారీ స్పందన లభిస్తుంది. బుధవారం 21 వార్డు హరిజనవాడ కర్రెమ్మ గుడి ప్రాంతంలో ఎమ్మెల్యే ఇంటికి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# చట్టాలను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలి

**నారాయణపేట జిల్లా బ్యూరో మే1(జనం సాక్షి):**




కార్మికుల సంక్షేమం కోసం అనేక చట్టాలు ఉన్నాయని, అవగాహన పెంచుకుని వాటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మీపతి గౌడ్ అన్నారు. ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని (మే డే) ను పురస్కరించుకొని బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు.సదస్సులో లక్ష్మీపతి గౌడ్ మాట్లాడుతూ.. కార్మికుల హక్కులు బాధ్యతలను తెలిపేందుకు సదస్సును ఏర్పాటు చేసినట్లు చెప్పారు. న్యాయవ్యవస్థలో ఉచిత న్యాయ సలహాలు ఇచ్చేందుకు లీగల్ డిఫెన్స్ సిస్టం ఉందని తెలిపారు. మహిళలు, ఎస్సీ, ఎస్టీ, మూడు లక్షల లోపు సంవత్సరాల ఆదాయం కలిగిన బీసీలకు ఉచిత న్యాయ సేవలు అందుతాయన్నారు. న్యాయ సలహాల కోసం 15100 నెంబర్ కు ఫోన్ చేసి సమస్యను చెప్తే పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు. ఈ నెంబర్ రెండు నెలల నుంచి అందుబాటులోకి వచ్చిందని ఆయన చెప్పారు. సదస్సులో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె. సురేష్ మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు సూచనల మేరకు చట్టాలు – హక్కుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఇలాంటి సదస్సులను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ సునీత అధ్యక్షతన జరిగిన ఈ సదస్సు లో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ నాగేశ్వరి, సీనియర్ న్యాయవాది రఘువీర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మే డే స్ఫూర్తితో కార్మిక పోరాటాల్ని ఉధృతం చేయాలి

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు

**మాగనూర్ (జనం సాక్షి)**



మే డే స్ఫూర్తితో కార్మిక చట్టాలను ఉధృతం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు డిమాండ్ చేశారు, 138వ మే డే ఉత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని సర్కిల్ దగ్గర సిఐటియు జెండాను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూరు ఆంజనేయులు, సీనియర్ నాయకులు భరత్ కుమార్ మాట్లా డుతూ, కేంద్ర బిజెపి ప్రభుత్వం గత పదిసంవత్సరాల కాలంలో కార్మికులకు నష్టం చేసే, కార్పొరేట్లకు లాభం చేకూర్చే విధానాలను అనుసరిస్తూ గత బ్రిటిష్ పాలనలో సాధించుకున్న టువంటి కార్మిక సంక్షేమ చట్టాలనుకూడా రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురావడం జరిగింది. ఇటువంటి కార్మిక వ్యతిరేక విధానాన్ని అనుసరిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ఓటు ద్వారా కూడా మన వ్యతిరేకతను తెలియజేపాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అంతేకాక పెద్ద ఎత్తున సంఘటితంగా ఉద్యమాలకు కార్మిక వర్గం సిద్ధపడాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు కారోబార్ అశోక్, హరిజన్ హనుమంతు, తిప్పమ్మ ,కాసిం, ఆశా వర్కర్స్ ,మధ్యాహ్న భోజన కార్మికులు గంగమ్మ అనంతమ్మ ,భవన నిర్మాణ కార్మికులు కే మారెప్ప, దాసరి రాజు, బోయ రవి, పెద్దింటి రాజు, సిఐటియు నాయకులు యస్. ఆంజనేయులు ,గొల్ల నరేష్ ,కే నరసింహ,బి నర్సింహులు, తదితరులు పాల్గొనడం జరిగింది.



# సద్దలోనిపల్లి శ్రీకృష్ణస్వామి హుండీ లెక్కింపు

**మల్దకల్ మే1 (జనం సాక్షి)**

మండల పరిధిలోసద్దలోనిపల్లి గ్రామంలో స్వయంభు శ్రీకృష్ణ స్వామి దేవస్థానంలో బుధవారం10 గంటల నుండి ఒంటిగంట వరకు దేవాలయం హుండి లెక్కింపు జరిగింది. ఈ లెక్కింపులో 5,94,534 రూపాయలు రాగా,గత సంవత్సరము 4 లక్షల 33,587 రూపాయలు వచ్చిందని, గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం1 లక్ష 60 వేల 947 ఆదాయం అధికంగా వచ్చిందని దేవస్థానం ఈవో పురేందర్, ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రామకృష్ణ, గ్రామ మాజీ సర్పంచ్, ఉపసర్పంచ్ గ్రామ పెద్దలు గ్రామస్తులు, లెక్కింపులో తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన ఉచిత కంటి వైద్య శిబిరం

**మక్తల్ మే 01 (జనంసాక్షి)**



లయన్స్ క్లబ్ సేవా భవనం నందు లయన్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో లయన్స్ క్లబ్ మక్తల్ బీమా ఆధ్వర్యంలో లయన్ బి.అంబాదాస్ రావు అధ్యక్షతన లయన్ అనుగొండ శ్రీనివాసులు విజన్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ సహకారంతో పదవ ఉచిత మెగా కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. సర్వేంద్రియానం నయనం ప్రధానం.. చూపు లేని వారికి ,కంటి పొరలు ఉన్నవారికి కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి లయన్స్ క్లబ్ మక్తల్ భీమ నుంచి కంటి శస్త్ర చికిత్సలు చేయించి ఈ సంవత్సరము ఇప్పటివరకు సుమారు 400 మందికి మక్తల్ నియోజకవర్గం స్థాయిలో చూపుని ప్రసాదించిన ఘనత లయన్స్ క్లప్ ఆఫ్ మక్తల్ బీమా దక్కిందని అధ్యక్షుడు అంబాదాస్ రావు తెలిపారు. బుధవారం నిర్వహించిన శిబిరంలో 120 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించగా.. 50 మందికి కంటి పొరల సమస్యలు ఉన్నట్టుగా గుర్తించి వారిని కంటి ఆపరేషన్ నిమిత్తం మహబూబ్ నగర్ జిల్లా రామ్ రెడ్డి లయన్ హాస్పిటల్‌కు ప్రత్యేక వాహనంలో తరలించామని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ మఠం వాదిరాజ్, కోశాధికారి అంజన్ ప్రసాద్, జాయింట్ సెక్రటరీ మామిళ్ల పృథ్వీరాజ్, డివి చారి తదితరులు పాల్గొన్నారు.



# టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులలో 62.4 లీటర్ల లిక్కర్ పట్టివేత

**నారాయణపేట జిల్లా బ్యూరో మే 1(జనం సాక్షి):**

పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలో కోటకొండకు చెందిన దస్తప్ప అనే వ్యక్తి వద్ద 46.800 లీటర్ల లిక్కర్, 11,700రూపాయల విలువ గల లిక్కర్, అలాగే నారాయణపేట పట్టణం సరఫ్ బజార్ కు చెందిన గౌరప్ప వద్ద 15.6 లీటర్ల 3 వేల 9వందల రూపాయల విలువ గల లిక్కర్ టాస్క్ ఫోర్స్ పోలీసులు బుధవారం పట్టుకున్నారు.మొత్తం 62.4 లీటర్లు, 15,600 రూపాయల విలువగల లిక్కర్ ను టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్లో అప్పగించారు. సిఐ శివశంకర్ ఆదేశాల మేరకు అక్రమంగా మద్యం తరలిస్తున్న దస్తప్ప, గౌరప్పలపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

# కార్మికులను ప్రభుత్వాలు గుర్తించాలి

### మండల కార్యదర్శి ఆటోమాలిక్




**మానవపాడు, మే 1 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల్ జిల్లా, అలంపూర్ నియోజకవర్గం పరిధిలో..మానవపాడు మండలం మానవపాడు, జల్లాపురంలో బుధవారం కార్మిక దినోత్సవం వేడుకలను కార్మికులు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ మండల కార్యదర్శి ఆటో మాలిక్ ఎర్ర జెండా ఎగరవేసి కార్మిక అమరవీరులకు నివాళులర్పించారు..కార్మిక సంఘాలు పోరాటాలతో సాధించిన కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతూ కార్మిక లోకానికి ప్రభుత్వాలు అన్యాయం చేస్తున్నాయన్నారు. కార్మికులను ప్రభుత్వమే గుర్తించాలని కోరారు. చికాగో అమరవీరుల పోరాట స్ఫూర్తితో కార్మికులంతా హక్కుల కోసం పోరాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జల్లాపురం ఆటో యూనియన్ అధ్యక్షుడు దేవరాజు,అశోక్,రాజు, నరసింహులు, షేక్షా, తదితరులు పాల్గొన్నారు



## డీకే అరుణమ్మ గెలుపునకై జోరుగా ప్రచారం

**మక్తల్ మే 01 (జనం సాక్షి)**

పాలమూరు బిజెపి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డీకే అరుణమ్మ గెలుపు కోసమై బుధవారం మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 171, 177 బూతులలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య ఆధ్వర్యంలో జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి పాలమూరు ఎంపీగా డీకే అరుణమ్మను గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయవలసిన బాధ్యత ఎంతైనా ఉందని అన్నారు. ఎంపీగా అరుణమ్మను గెలిపిస్తే పాలమూరు ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ కర్ని స్వామి, జిల్లా నాయకులు మల్లికార్జున, నాగప్ప, కౌన్సిలర్ చీరాల సత్యనారాయణ, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు దేవారింటి నరసింహారెడ్డి, కావలి వెంకటేష్, సుకన్య శేఖర్, అర్బన్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాంమహదేవ్, మండల అధ్యక్షుడు నరసింహ, పట్టణ ప్రధాన కార్యదర్శి నరేంద్ర, బూత్ అధ్యక్షులు ఆంజనేయులు బీజేవైఎం నాయకులు రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## దేశంలో పెరుగుతున్న అసమానతలు

### పెబ్ పెన్నార్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్

**సదాశిపేట మే 1 (జనం సాక్షి):**

భారతదేశంలో తీవ్రమైన అసమానతలు పేద ధనిక మధ్య తీవ్ర వ్యత్యాసాలు పెరుగుతున్నాయని, సంపద కొద్దిమంది చేతిలోకి వెళు తుందని, సమాజంలో కార్మికులు శ్రమ లేనిది ఏ వస్తువు ఉత్పత్తి కాదని సంపద సృష్టికర్తలు శ్రామికులని పెబ్ పెన్నార్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ అన్నారు. మేడే సందర్భంగా ఎంఆర్ఎఫ్ పరిశ్రమ, పెబ్ పెన్నార్ కంపెనీ, మున్సిపల్ కార్యాలయం ముందు మేడే సందర్భంగా సిఐటియు జెండాను ఆయన ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఎఫ్ యూనియన్ నాయకులు నర్సింలు, కృష్ణమూర్తి, సంతోష్ కుమార్, రాజు, నాగయ్య, విజయ్ వీర్, పెబ్ పెనార్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మల్లేశం, శ్రీనివాస్, రవి, నాగరాజు, మోహన్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలోకి భారీ చేరికలు

**కోహెడ ఏప్రిల్ 1 (జనం సాక్షి):**

కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో బిజెపి జాతీయ ప్రధానకార్యదర్శి బండి సంజయ్ సమక్షంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు ఖమ్మం వేంకటేశం ఆధ్వర్యంలో వింజపల్లి ఎంపీటీసీ ద్యాగటి సురేందర్, తంగాళ్లపల్లి వేణుగోపాస్వామి దేవస్థానం చైర్మన్ బిఆర్ఎస్ నాయకుడు ముప్పిడి శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ ఉద్యమకారుడు బిఆర్ఎస్ మాజీ మండల ప్రధానకార్యదర్శి అన్నాడి లక్ష్మారెడ్డితో పాటుగా శనిగరం, గుండారెడ్డిపల్లి, తంగాళ్లపల్లి, వింజపల్లి,



తీగలకుంటపల్లి గ్రామాలకు చెందిన బిఆర్ఎస్-కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు మోగిలిపాలం కృష్ణంరాజు, మాద రాజిరెడ్డి, గుజ్జు ధర్మయ్య, గికురు శ్రీనివాస్ రేవోజు శ్రీనివాస్, పుట్ట లక్ష్మణ్, నెరేళ్ల సదానందం, సింగిరాల సంతోష్, కొట్టె రవీందర్ ఎండి. మైమత్ ఖాన్, ఆరేళ్ళ బాబు జేరుపోతుల సంతోష్, బొగుల శ్రీకాంత్, కుదుమల బాబు, మద్దెల వెంకటేష్, చిట్ట రవి, గుళ్ల సురేష్, చొప్పరి బన్నీ, పొత్తూరు సాగర్, మరాఠీ సాయి, పిల్లి శ్రీకాంత్,కొమ్మిడి బాల్ రెడ్డి, సాయిండ్ల సంపత్, మెతుకు శేఖర్ రెడ్డి, తో పాటుగా వివిధ గ్రామాల నుండి బిజెపి పార్టీలో ఈరోజున చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండల కోఆర్డినేటర్ ఏనుగుల సందీప్, బిజెపి మండల ప్రధానకార్యదర్శి పిల్లి నర్సయ్య గౌడ్, బిజెపి మండల కార్యదర్శి గాజుల వేంకటేశ్వర్లు, బిజెవైఎం మండల అధ్యక్షుడు కంది సత్యనారాయణ రెడ్డి, నాయకులు నాగు అజయ్, శాతబోయిన హరీష్ యాదవ్, అన్నాడి మధుసూదన్ రెడ్డి, విశ్వనాథం రాజయ్య, తదితరులున్నారు.

## మట్టి రవాణాను అడ్డుకున్న వీఆర్ఏ చితకబాదిన అక్రమార్కులు

**తూప్రాన్ మే 1(జనం సాక్షి):**

ఎలాంటి అనుమతులు లేకుండా కొండాపూర్ శివారులో కంపెనీకి రెండు రోజులుగా అక్రమ మట్టి రవాణా జరుగుతున్న విషయం గమనించిన రెవెన్యూ కార్యాలయంలో పనిచేసే వీఆర్ఏ రాజు అక్రమం మట్టి రవాణాను అడ్డుకునే ప్రయత్నం చేయగా అక్రమార్కులు అతన్ని చితకబాదిన సంఘటన మనోహరాబాద్ మండలం కొండాపూర్ పారిశ్రామిక వాడలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. కొండాపూర్ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ప్రభుత్వ అధికారుల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అసైన్డ్ భూముల నుండి గత రెండు రోజులుగా పరిశ్రమలకు అక్రమం మట్టి రవాణా చేస్తున్ విషయం తెలుసుకున్న మనోహరాబాద్ రెవెన్యూ కార్యాలయంలో ఉండే వీఆర్ఏ తో పాటు విధులలో లేని మరో వీఆర్ఏ సహకారంతో మంగళవారం రాత్రి అక్రమం వట్టి రవాణాను అడ్డుకున్నారు. ఇది గమనించిన అక్రమార్కులు వారిని చితకబాజారు. ఈ విషయమై తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డిని వివరణ అడుగగా దాడి విషయం తెలియదని ఏ కంపెనీలో మట్టి కొడుతున్నారో ఆధారాలు ఇవ్వాలని ఓ విలేకరిని బెదిరించారు. విషయమై జిల్లా జాయింట్ కలెక్టర్‌కు జరిగిన సంఘటనను వివరించగా పూర్తిస్థాయిలో ఎంక్వయిరీ చేస్తానని ఆయన



తెలిపారు. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. అలాగే మట్టి రవాణాను అడ్డుకున్న వీఆర్ఏలను చితకబాదిన వారిపై కేసులు నమోదు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## ఉప్పరపల్లిలో బిజెపి జాతీయ ఉపాధి కూలీలతో ప్రచారం



**దౌల్తాబాద్ మే 1(జనం సాక్షి)**

ఈనెల 13న జరిగేమెదక్ పార్లమెంట్ ఎన్నికలలో నరేంద్ర మోడీ బలపరిచిన మెదక్ పార్లమెంట్ అభ్యర్థి దుబ్బాక మాజీ ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావుకుమద్దతు కోరుతూ దౌల్తాబాద్ మండలంలో ఉప్పర్ పల్లి గ్రామంలో బుధవారం జాతీయ ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లి బిజెపికి ఓటు వేయాలని జాతీయ ఉపాధి కూలీలను విజ్ఞప్తి చేశారు. శ్రమను నమ్ముకొని మండుటెండలో పనిచేస్తున్న వారికి కార్యకర్తలు సొంత డబ్బులతో మజ్జిగ పొట్లాలను ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా కూలీలను ఉద్దేశించి మండల బీజేవైఎం అధ్యక్షుడు బుర్ర రాజా గౌడ్, మీ కుటుంబాలను పోషించేందుకు మండుటెండను లెక్కచేయకుండా మీరు ఎలాగో పనిచేస్తున్నారో అదే మాదిరిగా దేశ భవిష్యత్తు కొరకై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రోజుకు పద్ధతి గంటల పాటు పనిచేసే ప్రపంచంలోనే భారతదేశాన్ని ఆర్థికంగా ఐదవ స్థానంలో ఉంచిన బిజెపి పార్టీకి ఓటు వేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు పెద్ది గాని చంద్రం, నరేష్ ,నరేందర్, చంద్రం, రాజు, సాయిరాం, రమేష్ ,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కే పట్టం కట్టాలి

### మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ రహిమోద్దిన్

**దౌల్తాబాద్ మే 1(జనం సాక్షి)**

కేవలం నాలుగు మాసాల పాలనలో తెలంగాణ ప్రజలకు పాలేవో, నీళ్లేవో తెలిసిపోయిందని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ రహిమోద్దిన్ తెలిపారు. ఈసందర్భంగా విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ప్రాణాలు పణంగా పెట్టి కేసీఆర్ తెలంగాణ సాధించడంతో పాటు బీడు భూముల్లో గోదావరి నీళ్లను పారించాడన్నారు. ఇంటింటికి తాగునీళ్లు, రైతుబంధు, రైతు బీమా, 200 పింఛిన్‌ను 2000లకు పెంచడం జరిగిందన్నారు. ఎన్నికల్లో 6 గ్యారంటీలు, 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బుట్టధాఖలు చేయడం



జరిగిందన్నారు. ఉప ఎన్నికల్లో గెలిచిన రఘునందన్ రావు చేసిందేమి లేదన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు డిల్లీ కేంద్రంగా పనిచేస్తాయని, కేసీఆర్ తెలంగాణ ప్రజల కేంద్రంగా పనిచేస్తారని తెలిపారు. కలెక్టర్‌గా పనిచేసిన వెంకట్రామరెడ్డి 100 కోట్లతో ట్రస్టు ఏర్పాటు చేసి యువతీ, యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందించడం జరుగుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓట్లు వేసి ఘన విజయం అందించాలని కోరారు.



## మేడే స్ఫూర్తితో మోడీకి వ్యతిరేకంగా ఉద్యమిద్దాం

### ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అందె అశోక్

**చేర్యాల మే 01 (జనం సాక్షి):**

మేడే స్ఫూర్తితో ప్రధాని మోడీకి వ్యతిరేకంగా ఉద్యమిద్దామని, కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అందె అశోక్ పిలుపునిచ్చారు. 138వ మేడేను పురస్కరించుకొని బుధవారం చేర్యాల మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాలలో ఏఐటీయూసీ, సీపీఐ ఆధ్వర్యంలో ఎర్ర జెండాను ఆవిష్కరించి ఘనంగా వేడుకలను నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, వలబోజు నరసింహాచారి, జంగిలి యాదగిరి, రామగల్ల నరేష్, పొన్నబోయిన మమత, కత్తుల భాస్కర్ రెడ్డి, బంగారు ప్రేమ్ కుమార్, కర్రె ఆంజనేయులు, కుడిక్యాల బాల్ మోహన్, గూడెపు సుదర్శన్, బండారి సిద్దయ్య, నంగి కనకయ్య, గజ్జల సురేందర్, తుప్పతి రాజు, చింతల నరేష్, ముచ్చాల రామకృష్ణ, సుంకరి తిరుపతి, వెలుగల యాదగిరి, వెలగల మురళి, బోయిని రాజు, ఎర్ర అశోక్, దండ బోయిన వెంకటేష్, చిగుళ్ల నరేష్, గడ్డి పరమేష్, బింగి దుర్గయ్య, భాగ్య, రజిత, మల్లవ్వ, కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కళాశాలలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగ నియామకాల భర్తీ వాయిదా

### జిల్లా కలెక్టర్ సంతోష్

**గద్వాల నడిగడ్డ, మే 1 (జనం సాక్షి)**

ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఖాళీగా ఉన్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగ నియామకాల భర్తీ కొసం అర్హులైన అభ్యర్థుల నుండి డేటా ఎంట్రీ ఆపరేటర్ -11, ఆఫీసు సబార్డి నేట్ -09, ల్యాబ్ అటెండెంట్ -03, థియేటర్ అసిస్టెంట్-01 మొత్తం 24 పోస్టులకు సంభందించి దరఖాస్తులను స్వీకరించడం జరిగింది. దరఖాస్తు చేసుకున్న అర్హుల తొలి జాబితా వివరాల ప్రకారం డేటా ఎంట్రీ ఆపరేటర్-694, ఆఫీసు సబార్డినేట్-1533, ల్యాబ్ అటెండెంట్ -204, థియేటర్ అసిస్టెంట్ -04 దరఖాస్తులు స్వీకరించినట్లు సంభందించిన వివరాలు ఇదివరకే విడుదల చేయడం జరిగిందని జిల్లా సెలక్షన్ కమిటీ అధ్యక్షులు జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 2వ తేదీన నిర్వహించాల్సిన ఎంపిక ప్రక్రియ అనివార్య కారణాలవల్ల ఆలస్యం అవుతున్నందున, తుది జాబితా విడుదల, లాటరీ ప్రక్రియ నిర్వహించే తేదీని తదుపరి తెలియపరచడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో వివిధ పోస్టుల నిమిత్తం దరఖాస్తులు చేసుకున్న నిరుద్యోగులు ఈ విషయాన్ని గమనించగలరని ఆయాన తెలిపారు.

# నకిలీ వంశీస్తుల అరెస్ట్

## 15కోట్ల విలువ ప్లాట్ కాజేసినట్లు గుర్తింపు

### జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్




సంగారెడ్డి ప్రతినిధి, మే 1(జనం సాక్షి)

నకిలీ ఆధార్, నకిలీ పత్రాలు, నకిలీ ఓనర్, నకిలీ వంశస్తులను సృష్టించి కోట్ల విలువ చేసే ప్లాట్లను కొల్లగొడుతున్న ముఠా గుట్టును సిసియస్ పోలీసులు రట్టు చేశారు. నకిలీ వంశీస్తులుగా చాలమని అవుతున్న వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీనికి జిల్లా ఎస్పీ రమేష్ వివరాలను మీడియా సమావేశంలో వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో భూముల విలువలు పెరగడంతో అక్రమార్కులు అడ్డదారిలో డబ్బులు సంపాదించాలని నకిలీ ఆధార్, నకిలీ పత్రాలను, నకిలీ ఓనర్లను, నకిలీ వంశస్తులను సృష్టిస్తూ అమాయక ప్రజల స్థలాలను కాజేస్తూ ఇబ్బందులకు గురిచేస్తూ తప్పుడు మార్గంలో డబ్బులు సంపాదిస్తున్నారన్నారు. నకిలీ పత్రాలు, నకిలీ ఓనర్లను సృష్టించి ప్లాట్ లను కాజేసిన విషయమై గత నెల 20 వ తేదీన అరెస్ట్ కాబడిన నిందితులు దుర్గా ప్రసాద్, సుబ్బరావు, రవిగౌడ్ లను పోలీసు కస్టడీకి తీసుకొని విచారించగా వీరు ముగ్గురు వ్యక్తులు కలిసి ఒక ముఠాగా ఏర్పడ్డారు. జిల్లాలో అమీన్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అమీన్పూర్, రామేశ్వరం బండా ప్రాంతంలో గల, గత 20-25 సంవత్సరాలుగా ఖాళీగా వున్న ప్లాట్ లను గుర్తించి, అట్టి ప్లాట్ యొక్క అసలు యజమాని వివరాలు తెలుకుని, రెండు మార్గాలలో (మోడస్ ఆపరేండి) నకిలీ యజమానిని సృష్టించి అసలు యజమాని పేరు మీదుగా నకిలీ ఆధార్ కార్డు, నకిలీ సెల్ డీడ్, లింక్ డాక్యుమెంట్లను తయారు చేసి ప్లాట్లను అమ్మడం, నకిలీ వంశస్తులను సృష్టించి ప్లాట్లను అమ్మడం. అందుకోసం బండి దుర్గాప్రసాద్, రవిగౌడ్ లు చాలా కాలంగా (గత 20-25 సంవత్సరాలు)గా ఖాళీగా ఉన్నా ప్లాట్లను గుర్తించి, ఆ ప్లాట్ యజమానికి సరిపడిన వయస్సు గల వ్యక్తి లేదా మహిళా కావాలి అని సుబ్బారావుతో చెప్పగా సుబ్బారావు అమాయక ప్రజలను ఎంచుకొని, వారికి రెండు, మూడు వేల రూపాయలు ఇస్తామని చెప్పి, వారు చెప్పిన రోజు రిజిస్ట్రేషన్ ఆఫీస్ కు వచ్చి సంతకాలు చేయవలసిందిగా ఒప్పందం చేసుకొని, అసలు యజమాని పేరు మీద నకిలీ ఆధార్ కార్డ్ ను తయారు చేసి ప్లాట్లను అతని నుండి వేరే వ్యక్తికి, అతని నుండి మరో వ్యక్తికి ఇలా ఇద్దరు ముగ్గురు పేర్ల మీదికి మార్చి, వేరే వ్యక్తులకు అమ్మి అక్రమ మార్గంలో డబ్బులు సంపాదించేవారని తెలిపారు. మరొక మోడస్ ఆపరేండి నకిలీ వంశస్తులను సృష్టించి అసలు యజమాని మరణించినట్లుగా మరణధ్రువీకరణ పత్రం మరియు యజమాని యొక్క కూతురి క్రింద వేరే మహిళల పేరు మీద ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికేట్ సృష్టించి, అతని వంశస్తులైన, కూతురు ఉన్నట్లుగా వేరే మహిళలను సృష్టించి ప్లాట్లను అమ్మి అక్రమ మార్గంలో డబ్బులు సంపాదించేవారు. ఈ ముఠా నకిలీ ఆధార్, నకిలీ పత్రాలు, నకిలీ వంశస్తులను సృష్టించి, ఇప్పటి వరకు 15 నుంచి 20 ప్లాట్లను అమ్మారని, ఈ ప్లాట్ల విలువ సుమారు 15 కోట్ల వరకు ఉంటుందన్నారు. ఈ విధంగా నకిలీ ఆధార్, నకిలీ పత్రాలు, నకిలీ వంశస్తులను సృష్టించి అమాయక ప్రజల ప్లాట్ లను కాజేయడంలో రిజిస్టర్ కార్యాలయం వారి నిర్లక్ష్యం కొట్టొచ్చినటట్లుగా కనిపిస్తుందని, వారిపై కూడా చర రిత్య తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. జిల్లా ప్రజలు ఇట్టి విషయంలో జాగ్రత్త వహించాలని, నకిలీ పాత్రల కేటుగాల వలలో పడకూడదని, ప్లాట్ ల కొనుగోలు విషయంలో ఒకటి రెండుసార్లు చెక్ చేసుకోవాలని ఎస్పీ సూచించారు. ఈ సమావేశంలో లో సిసియస్. ఇన్ స్పెక్టర్ కిషోర్, డీసీఆర్బీ ఇన్ స్పెక్టర్ రమేష్, సిసియస్. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మేడే స్పూర్తితో కార్మికుల హక్కుల కోసం పోరాటాలు నిర్వహిస్తాం



- పెట్టుబడిదారుల సంక్షేమం కోసం పనిచేస్తున్న కేంద్ర ప్రభుత్వం
- రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి జయరాజ్

**సదాశివపేట మే 1 (జనం సాక్షి):**

కేంద్ర ప్రభుత్వం కార్మికుల పేద ప్రజల సమస్యలను పరిష్కరించకుండా పెట్టుబడు దారులకు లాభాలు వచ్చే విధంగా వారి సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందని మేడే స్పూర్తితో కార్మిక హక్కుల కార్మిక సంక్షేమం కోసం పోరాటాలు నిర్వహిస్తామని రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి జి జయరాజ్ అన్నారు. ఈ రోజు మే డే సందర్భంగా సదాశివపేట అంబేద్కర్ విగ్రహం దగ్గర సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభ సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటి జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ ఎంఆర్ఎఫ్ యూనియన్ నాయకులు నర్సింలు, రాజు, సంతోష్ కృష్ణమూర్తి, వేణుగోపాల్, సందీప్ కుమార్, గౌస్, మల్లేష్, పెబ్ పెన్నర్ యూనియన్ నాయకులు ఎన్ శ్రీనివాస్, నీలం మల్లేశం, రవి, నాగరాజు, బులు క్రాఫ్ట్ యూనియన్ నాయకులు శ్రీనివాస్, సంజీవరావు, శేఖర్, వీరేశం, చందర్, అంగన్వాడి ఆశ యూనియన్ నాయకులు సంగీత, లావణ్య, స్వరూప, ప్రవీణ, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు శేఖర్, దశరథ్, మైపాల్, మున్సిపల్ యూనియన్ నాయకులు మానేష్, అంజయ్య, రాజు, రుక్కమ్మ, లక్ష్మి, బస్సు డ్రైవర్ సీనియర్ నాయకులు శ్రీనివాస్, రవి, సిపిఎం నాయకులు భూషణం, టి మల్లేశం, ఎండి ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థికి ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం



**చిన్నశంకరంపేట మే 01 (జనం సాక్షి)**

ఉద్దెర మాటలతో అమలు కానీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజా సదుపాన్ని ప్రజలకు తెలియజేసి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి "కారు గుర్తు"కు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని బుధవారం ఉమ్మడి మండలం సంకాపూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు పట్లోరి రాజు పార్టీ నాయకులతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు టిఆర్ఎస్ పార్టీ ఆవశ్యకతను ప్రజలు తెలుసుకుంటున్నారని పేర్కొన్నారు. 12 రోజులపాటు గడపగడపకు వెళ్లి గతంలో చేసిన, సాధించిన, ప్రగతిని ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పట్లూరి రాజు, నార్సింగ్ మండల అధ్యక్షులు కుమ్మరి బాబు, వైసీపీ సుజాత, చిన్నశంకరంపేట వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్, తాజా మాజీ సర్పంచులు సుజాత శ్రీనివాస్, మంచాల లక్ష్మణ్,గౌండ స్వామి, మెదక్ నియోజకవర్గ నాయకులు రాధా కిషన్ రావు, ఏకే రమేష్, చందర్రావు, నాయకులు సిద్దా గౌడ్ ,అనిల్ గౌడ్, మోహన్ రెడ్డి, మహేందర్ సింగ్ ,శ్యామ్, కుమార్, మల్లేశం, నరేష్, రాజకుమార్, అజయ్ గౌడ్, మంగ్యనాయక్ ,రామ్ సింగ్, పాల్గొన్నారు.

## కార్పొరేట్ విధానాలు అనుసరిస్తున్న బిజెపిని గద్దె దించాలి

**చేర్యాల మే 01 (జనం సాక్షి):**

ప్రపంచ కార్మిక దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని ముస్త్యాల గ్రామంలో బుధవారం సిపిఐ(ఎం) జెండాను మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో, సిఐటియు జెండాను సిఐటియు మండల నాయకులు రేపాక కుమార్ ఆవిష్కరించారు. మండల కేంద్రంలో పార్టీ కార్యాలయం వద్ద పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, పాత బస్టాండు ఆవరణలోని జెండాను మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో, అంబేద్కర్ మార్కెట్ సెంటర్ లో కమలాపురం జూకయ్య ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో గొర్రె శ్రీనివాస్, పండుగ యాదగిరి, ఎండి కరీం, చిమ్మ చంద్రం, పొనుగోటి శ్రీనివాస్ రెడ్డి, మరియాల సత్తయ్య, గర్నపెల్లి చంద్రం, గర్ణ పెల్లి రాములు, గౌరయ్య ,మోకు దేవేందర్ రెడ్డి, రవి, ఎన్ కనకయ్య, దాసరి కనకయ్య, తాడూరు నర్సింలు, పరశురాములు, దర్శనం రమేష్, వంకాయల కనకయ్య, డప్పు కిషన్, కనుకయ్య, మల్కనీ ఎల్లయ్య, సువర్ణ తిరుపతి, బండారి రేగులు నర్ర పోసి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





## ఆరు గ్యారెంటీ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**వెల్దుర్తి మే 1 (జనం సాక్షి)**

మాసాయిపేట మండలంలో టిఆర్ఎస్ పార్టీ నుండి సుమారు 40 మంది కార్యకర్తలతో పాటు ఐదుగురు తాజా మాజీ వార్డు సభ్యులు సొసైటీ డైరెక్టర్ ఊదం డపురం నర్సింలు నర్సాపూర్ క్యాంపు కార్యాలయంలో పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి సమక్షంలో వీరంతా కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది. ముఖ్యంగా దేశ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే నమ్మకంతో గతంలో కాంగ్రెస్ పార్టీ భారత దేశ అభివృద్ధికి ఎంతగానో శ్రమించిందని అన్ని వర్గాల వారికి కాంగ్రెస్ పార్టీలోనే సమన్వయం జరుగుతుందన్న ప్రగాఢ నమ్మకంతో పార్టీలో చేరుతున్నట్లు వారన్నారు. ముదిరాజ్ ముద్దుబిడ్డ నీలం మధు గెలుపుకు అహర్నిశలు కృషి చేస్తామని వారన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి ధనబలం కన్నా కాంగ్రెస్ పార్టీ జనబలం ఎంతో గొప్పదని మాసాయిపేట మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి అన్నారు.



## ఖబర్దార్ కొత్త ప్రభాకర్ రెడ్డి, వెంకటరామిరెడ్డి

### బిజెపి మండల పార్టీ అధ్యక్షులు సర్వ్ భూపాల్ రెడ్డి

**దౌల్తాబాద్ మే 1(జనం సాక్షి)**

దౌల్తాబాద్ మండల కేంద్రంలో మంగళవారం జరిగిన రోడ్ షోలో బిజెపి పార్లమెంట్ అభ్యర్థి, దుబ్బాక మాజీ ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావుపై దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను బిజెపి మండల పార్టీ అధ్యక్షులు సర్వ్ గారి భూపాల్ రెడ్డితీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిషన్ మోర్చా ఉపాధ్యక్షులు దేవుడి నరసింహారెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు బుర్ర రాజు గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు ముత్యాల శ్రీనివాస్, కుర్మ గణేష్, శక్తి కేంద్ర ఇన్చార్జి బోరింగ్ శ్రీనివాస్, బిజెపి నాయకులు సంద రాజు, కర్ణాకర్, ముత్యం గారి రాములు, హనుమంతు, మధు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మేడే వేడుకలు

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మే డే వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, పార్లమెంట్ సభ్యులు మన్నే శ్రీనివాస్ రెడ్డి, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ నర్సింహులు, డీసీసీబీ వైస్ చైర్మన్ వెంకటయ్య, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు కృష్ణ మోహన్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గణేష్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రమించారు..సాధించారు!

మొదటి పేజీ తరువాయి..

**చేర్యాల విద్యార్థుల ప్రతిభ**

కంది మండలం లోని చేర్యాల ఉన్నత పాఠశాల నుండి 81 మంది విద్యార్థులు 10 వ తరగతి పరీక్షలకు హాజరు కాగా మొత్తం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. పాఠశాల నుండి 9.8 జిపిఏ పాయింట్లు పొందిన 5 గురు విద్యార్థులు మండల టాపర్లుగా నిలిచారు. నౌషీన్ బేగం, కీర్తన, కవ్యాంజలి, శ్రుతి మమతలు మండల టాపర్లుగా నిలిచారు. మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట రాజయ్య మరియు ఉపాధ్యాయులు అభినందనలు తెలియచేశారు.

## మోడీ విశాల్ జనసభ విజయవంతం

మొదటి పేజీ తరువాయి..

ఈ సభలో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ మోడీ గంటన్నర మాట్లాడారంటే ఆయనకు ఇక్కడి ప్రజలపై ఉన్న ప్రేమ ఎంత ఉందో స్పష్టంగా కనిపిస్తుంది. మోడీ ఉపన్యాసం వినడానికి ప్రజలు స్వచ్ఛందంగా తండోపతండాలుగా కదిలి వచ్చారని తెలిపారు. నరేంద్రమోడీ అన్ని అంశాలను కూలంకుషంగా చెప్పారని, ప్రతి పక్షాలు రాజ్యాంగం, రిజర్వేషన్లకు సంబంధించి చేస్తున్న దుష్ప్రచారాలను మోడీ తిప్పికొట్టారని వివరించారు. లింగాయత్, ఓబిసీ, ఎస్సీ వర్గీకరణ తదితర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ప్రధాని మాట ఇచ్చారని తెలిపారు. మోసపూరిత వాగ్దానాలతో కాంగ్రెస్ గద్దెనెక్కిందని,ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రేవంత్ రెడ్డి విఫలం అయ్యాడని పేర్కొన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కు జాతీయ రహదారులు, కేంద్రీయ విద్యాలయం,రైల్వే లైన్ తదితర అన్ని రంగాల్లో మోడీ సహకారంతో అభివృద్ధి చేశామని చెప్పారు. నిమ్జ్ అభివృద్ధి కోసం క్రృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి..

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దిశా నిర్దేశం చేశారు. అనంతరం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ మక్తల్ మున్సిపల్ లో గత ప్రభుత్వంలో నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. మన ప్రజా ప్రభుత్వం లో మక్తల్ మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో నడిపించడంలో ప్రధాన పాత్ర పోషిస్తానని అన్నారు. మరి ముఖ్యంగ విద్య వైద్యం అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం ప్రధాన లక్ష్యమని అన్నారు. అందుకు అనుగుణంగా పార్లమెంటు అభ్యర్థిగా డాక్టర్ చల్లా వంశీచందర్ రెడ్డిని మక్తల్ మున్సిపల్ టౌన్ నుండి 23 బూతులలో భారీ మెజార్టీ ఇచ్చి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ నుండి షేక్షావలిని బహిష్కరణ

### జెడ్పి చైర్ పర్సన్ సరితమ్మ

**మల్దకల్ మే 1(జనం సాక్షి)**

గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం విఠలాపురం గ్రామ మాజీ ఎంపీటీసీ షేక్షావలి ఒక మహిళను వేధించిన కేసులో ఉన్నందున మాజీ ఎంపీటీసీ షేక్షావల్లిని కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరిస్తున్నట్లు జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మఒక ప్రకటనలో తెలిపారు. మహిళలకు పెద్దపీట వేసిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఇలాంటి వారికి చోటు లేదని తెలిపారు. ఏ రాజకీయ పార్టీలో ఉన్న వ్యక్తులు ఇటువంటి కార్యకలాపాలకు పలు పడితే ఉపేక్షించేది లేదని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరితమ్మ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లత్తిపురం వెంకట్రామిరెడ్డి, మాజీ ఎంపిపి గోవింద్, అల్వాల రాజశేఖర్ రెడ్డి, నాగశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలకు వివరించండి

మొదటి పేజీ తరువాయి..

అధికారంలోకి వచ్చాక ఇచ్చినా హామిలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని ఆయన కోరారు. మహబూబ్ నగర్ లో ఇప్పటికే తాగునీటి కొరత ప్రారంభం అయిందనీ, ఖాళీ బిందెలతో రోడ్ల మీదకు వచ్చి మహిళలు ఆందోళన చేస్తున్నారనీ ఆయన ఆరోపించారు. కరెంటు కోతలతో ప్రజలతో పాటు రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పది యేండ్ల కాలంలో ఎప్పుడు ఇలాంటి పరిస్థితులు లేవన్నారు . అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లేసి కాంగ్రెస్ ను గెలిపించినందుకు ప్రజలు లోలోపల మదన పడుతున్నారని, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. పార్టీకి పూర్వ వైభవం వస్తుందని, పార్టీ కోసం పని చేస్తున్న నాయకులకు, కార్యకర్తలకు పార్టీతో పాటు తాను కూడా అండగా ఉంటానన్నారు. పార్టీ పటిష్టత కోసం పని చేస్తున్న వారికీ భవిష్యత్ లో మంచి అవకాశాలు వస్తాయన్నారు. బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డి కి మద్దతుగా వార్డ్ స్థాయి నుండి ప్రచారం నిర్వహించాలనీ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్లమెంట్ సభ్యులు మన్నే శ్రీనివాస్ రెడ్డి, జడ్చర్ల మాజీ శాసన సభ్యులు లక్ష్మా రెడ్డి, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ నర్సింహులు, డీసీసీబీ వైస్ చైర్మన్ వెంకటయ్య, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు కృష్ణ మోహన్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గణేష్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు శివరాజ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## పేటలో వైభవంగా అంబేద్కర్ జాతర



**రాజ్యాంగ స్ఫూర్తిని రగిలిద్దాం**

**అంబేద్కర్ ఆశయాలు కొనసాగిద్దాం**

**నారాయణ పేట జిల్లా బ్యూరో మే 1(జనం సాక్షి) :**

నారాయణపేట జిల్లా కేంద్రంలో బుధవారం జిల్లా అంబేద్కర్ 2వ జాతర ఉత్సవాలను వైభవంగా జరిగాయి. అంబేద్కర్ జాతర జిల్లా కమిటీ అధ్యక్షుడు కౌన్సిలర్ మహేష్ ఆధ్వర్యంలో దళిత, బిసి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలు వేలాది మంది స్థానిక ఎంబి హైస్కూల్ నుంచి పురవిధు గుండా నృత్యాలు చేస్తూ పాటలు పాడుతూ ర్యాలీ ఉత్సాహంగా నిర్వహించారు. అనంతరం స్థానిక మెట్రో గార్డెన్‌లో జరిగిన సభలో ముఖ్య వక్తలు ప్రొఫెసర్ కాసిం, చుక్క రాంనర్సయ్య మాట్లాడుతూ అంబేద్కర్ బడుగుల అభ్యున్నతి కోసం ముందు చూపుతో రాజ్యాంగం రచించారని అన్నారు.రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ రగిల్చి ప్రగతి సాధించాలన్నారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పరిరకషించుకోవాల్సిన అవసం ఉందని పిలుపు నిచ్చారు.వారి మాటలు అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ సమావేశంలో ఈశ్వరమ్మ, డి చంద్రశేఖర్, రమేష్, చంటి, చిన్నయ్య, హనుమంతు, పద్మ, చిన్నికృష్ణ, హనుమంతు, డి కృష్ణ, పాండు తదితరులు పాల్గొన్నారు.

## బల్బూర్ గొండలో అగ్ని ప్రమాదం

**3 గడ్డివాములు, 2 పశువుల పాకలు, స్పింక్లర్ పైపులు దగ్ధం**

**లక్ష రూపాయలు ఆస్తి నష్టం**

**గండిడ్ మే 1 (జనం సాక్షి)**

ప్రమాదవశాస్తూ గడ్డివాములకు నిప్పంటుకొని గడ్డివాములు దగ్ధం అయినా సంఘటన బుధవారం గండీడ్ మండల పరిధిలోని బల్బూర్ గొండ గ్రామ పరిధిలో చోటుచేసుకుంది.



స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. బల్బూర్ గొండ గ్రామంలోని ఇద్దరు రైతులు బసిరెడ్డిపల్లి అంజయ్య, బసిరెడ్డిపల్లి మల్లప్ప లకు చెందిన మూడు గడ్డివాములు, 2 పశువుల పాకలు, పశువుల పాకలో దాచుకున్న స్పింక్లర్ పైపులు దగ్ధమయ్యాయి. సుమారు లక్ష రూపాయల ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు.

# అమరవీరుల రక్తం నుండి పుట్టింది ఎర్రజెండా

**యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. కృష్ణయ్య**

**వీపనగండ్ల మే 1 (జనం సాక్షి)**

వీపనగండ్ల మండల కేంద్రంలో సిఐటియు, యుటిఎఫ్ మరియు కెవిపిఎస్ ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాన్ని జెండా ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి కృష్ణయ్య, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి రాధాకృష్ణ హాజరై వారు మాట్లాడుతూ..కార్మికుల శ్రమను దోపిడీ చేస్తూ ఇలాంటి సమయం మరియు సెలవులు లేకుండా శ్రమ దోపిడి జరుగుతున్న సమయంలో చికాగో నగరంలో కార్మికుల ఆలోచనలో పుట్టిన మార్పు ఈ మేడే అని వారు ఈ సందర్భంగా అన్నారు. కార్మికులకు ఎనిమిది గంటల పని



సమయం కావాలని, అదేవిధంగా వారానికి ఒకరోజు సెలవు దినం ప్రకటించాలని కార్మికులు ధర్నా చేస్తే దోపిడి వ్యవస్థకు అనుకూలమైన అప్పటి చికాగో పోలీసులు కార్మికులను నిర్దాక్షిణ్యంగా లాటి చార్జ్ మరియు కాల్పులు చేశారని ఎంతోమంది కార్మికులు తమ ప్రాణాలను త్యాగం చేసి అమరులయ్యారని, ఆ రక్తపు మరుగుల నుంచి వచ్చిన జెండనే ఈ ఎర్రజెండా అని వారు తెలిపారు. ఎలాంటి రంగమైన కార్మికులందరూ ఏకతాటిపై నిలిచి తమ హక్కుల కోసం పోరాడాలని అప్పుడే అన్ని ప్రభుత్వాలు కార్మికులకు అనుకూలమైన చట్టాలు తీసుకువస్తాయని వారు తెలిపారు. కార్మికులందరూ సంఘటితమై కార్మిక వ్యతిరేక చట్టాల కోసం నిరంతరం పోరాటం చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీపనగండ్ల మండలం కెవిపిఎస్ ప్రధాన కార్యదర్శి డి. మురళి, పానగల్ మండలం యు.టి.ఎఫ్ ప్రధాన కార్యదర్శి డి. రాముడు, డి మోహన్, ఆశన్న, హమాలీ సంఘం అధ్యక్షుడు రాముడు, మీసాల శ్రీను, రామకృష్ణ, వెంకటేష్, డి.నాగేష్, నక్క ఈశ్వర్, నవీన్ మరియు హమాలీ కార్మికులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తిలో ముమ్మరంగా కాంగ్రెస్ ప్రచారం

**వనపర్తి బ్యూరో మే01 (జనం సాక్షి)**

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా డాక్టర్ మల్లురవి గెలుపు ఖాయమని కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ పగిడాల శ్రీనివాసరెడ్డి అన్నారు, మల్లు రవి గెలుపు కోసం కొల్లాపూర్ వనపర్తి నియోజకవర్గలలో విస్తృతంగా డాక్టర్ శ్రీనివాసరెడ్డి పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమని ఈ రాష్ట్రంలో కెసిఆర్ కు పట్టిన గతి కేంద్రంలో బిజెపి కూడా వచ్చే పార్లమెంటు ఎన్నికల ఫలితాల తర్వాత అదే గతి పడుతుందని ఆయన అన్నారు. ఎక్కడ చూసినా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం కడుతున్నారని మల్లు రవి గెలుపు కోసం మహిళలు ముక్తకంఠతో ఎదురుచూస్తున్నారని ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసినా ఈసారి కేంద్రంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ప్రధానమంత్రిగా రాహుల్ గాంధీ ఢిల్లీ పీఠంపై ఎక్కడమని తథ్యం అన్నారు.



## మతోన్మాదం ఓడిస్తేనే దేశానికి భవిష్యత్తు

**పటాన్చెరువు మే01(జనంసాక్షి)**

పటాన్ చెరువు మండలం పాశమైలారంలో వివిధ పరిశ్రమల వద్ద సిఐటియు ఆధ్వర్యంలో జెండావిష్కరణలు చేయడం జరిగింది. సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య పిలుపు మేరకు బుధవారం నాడు మేడే సందర్భంగా పాశమైలారం ప్రాంతంలో కిర్బీ, హిం జల్ ,పార్లే , వ్యాగ్వాల్స్ ,సిన్నర్జి పరిశ్రమల వద్ద జండాలు ఆవిష్కరణ చేయడం జరిగినది, అనంతరం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతోన్మాదన్ని ఓడిస్తేనే దేశానికి, ప్రజలకు భవిష్యత్తు అని అన్నారు. మోడీ మూడోసారి అధికారంలోకి వస్తే దేశంలో ఏమి మిగలదని ,అన్ని సంస్థలను నాశనం చేస్తుందని తీవ్రంగా విమర్శించారు. కార్మికులందరూ ఐక్య పోరాటలకు సిద్ధపడాలని కోరారు. హక్కులను చట్టాలను కాపాడుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వివిఎస్ రాజు, శ్రీనివాస్, మల్లేష్, రోషన్, సంతోష్ కుమార్, రాజశేఖర్, రాజు, ఆఫీసు, శాంత కుమార్, హరినాథ్, ఏడుకొండలు, విట్టల్ తదితరులు పాల్గొన్నారు.